www.epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

సామాన్యుల గళం

తెలుగు దినపత్రిక

సంపుటి - 18 | సంచిక 77 | ఎడిటర్ : వి. విక్రం కుమార్ | ఆదివారం 17, అక్టోబర్ 2024 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు 8 | వెల రూ. 5

### గురుకుల పాఠశాలలో ఉరేసుకుని 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**సంగారెడ్డి, నవంబర్ 16 (సమయం న్యూస్) :**



సంగారెడ్డి మండలం కొత్లాపూర్లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల 9వ తరగతి విద్యార్థిని స్వాతి ఇవాళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వెంటనే చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. కాని అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది

### ప్రభుత్వ విద్యాసంస్థలకు వెంటనే తాగునీటి వసతి కల్పించాలి

రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి

గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

4

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

**రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ**

**రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు**

**పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు**

**పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు**



**హైదరాబాద్, నవంబర్ 16(సమయం న్యూస్):**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %ఱఅూజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## శిండే.. అజిత్ పవార్లు గుజరాత్ గులాంలుగా మారారు

**ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు**

**తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం**

**ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం**

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి**

**చంద్రాపూర్,నవంబర్ 16(సమయం న్యూస్):**




శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%ొా% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ొా% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

**అనేక కొర్రీలతో బోనస్కు డుమ్మా**

**జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్**

**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్):**



అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపిం చారు. సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పు డేమో అనేక కొర్రీల పేరుతో డుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతు భరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొను గోళ్లు చెయ్యలేదని, వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెద్దె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా


**అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు**

**న్యూఢిల్లీ, నవంబర్ 16(సమయం న్యూస్):**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ొా% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్బాద్లో అమిత్ షా మాట్లాడుతూ%ొా% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్




## కశ్మీర్లో కురుస్తున్న మంచు



**శ్రీనగర్,నవంబర్ 16 (సమయం న్యూస్):**

జమ్ముకశ్మీర్లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్లో, బందిపొరా జిల్లా లోని అప్పర్ రీచెస్లో, గురెజ్, తులైల్, కంజల్వాన్లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. కశ్మీర్ అందాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

## బంగ్లాదేశ్పై ఆంక్షలు విధించాలి

### ట్రంప్ని కోరనున్న భారత అమెరికన్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 16(సమయం న్యూస్):**

హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ని, యూఎస్ కాంగ్రెస్ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడుల విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు." వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు.

అంతకుముందు దీపావళి వేడుకలకు హాజరైన ట్రంప్ మాట్లాడుతూ..కమలా, జోబైడెన్లు ఇద్దరూ ప్రపంచ వ్యాప్తంగా, అమెరికాలోని హిందువులను విస్మరించారని, వారు ఇజ్రాయిల్ నుంచి ఉక్రెయిన్ వరకు ఇబ్బందులు కలిగించారని, మేము అమెరికాను బలపరుస్తామని, శాంతిని తిరిగి తీసుకువస్తామని చెప్పారు. "బంగ్లాదేశ్లో మొత్తం గందరగోళ స్థితిలో ఉన్న హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలపై దాడి మరియు దోపిడీకి గురౌతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు. రాడికల్ లెఫ్ట్, మత వ్యతిరేక ఎజెండా నుంచి మేము హిందూ అమెరికన్లను రక్షిస్తామని, మీ స్వేచ్ఛ కోసం పోరాడుతామని ట్రంప్ చెప్పారు.

## లగచర్ల ఘనటలో మరో ఎనిమిది మంది అరెస్టు

వివరాలు 2లో

### పది దాటినా..

## చీకటి.. చీకటి

**ఢిల్లీలో తీవ్రమవుతున్న కాలుష్యం**

**న్యూఢిల్లీ, నవంబర్ 16 (సమయం న్యూస్):**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్నది. గాలిలో తేమ పెరిగినా కొద్దీ కాలుష్యం తీవ్రమవుతున్నది. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటింది. భజన్పురా ఏరియాలో ఉదయం 10 గంటలైనా మంచుకప్పుకుని చీకటి చీకటిగానే ఉంది. రోడ్లపై విజుబిలిటీ సరిగా లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పొల్యూషన్ను తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు, అధికార యంత్రాంగం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం పెద్దగా కనిపించడం లేదు. గ్రేప్ నియమాలు కూడా పొల్యూషన్ను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. ఉదయం 10 గంటల సమయంలో భజన్పురాలో పొగమంచు కమ్ముకుని ఉన్న దృశ్యాలు కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.



## శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు



**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్):**

శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నఖిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్బైజాన్కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం
తెలుగు దినపత్రిక

# ధాన్యం కొనుగోలులో రైతులకు పూర్తి భరోసా

**అధికారులు సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలి.**
**విజయవాడ డివిజన్ పరిధిలో 45 కొనుగోలు కేంద్రాలు.**
**ధాన్యం సేకరణ విధానంపై రైతులకు పూర్తి అవగాహన**
**విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య**

**విజయవాడ,నవంబర్16(సమయం న్యూస్):**

రైతు శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలులో అధికారులు పటిష్ట సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య అన్నారు. శనివారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డీవో చైతన్య.. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాలు, వ్యవసాయం, రెవెన్యూ, మార్కెటింగ్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. పంట కోతలు, ధాన్యం దిగుబడులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ, ధాన్యం రవాణా, మిల్లులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ రైతుల క్షేమాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో (ఆర్ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కేంద్రాలపై వీఏఏలు వంటి క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాల గురించి వివరించాలన్నారు. వివరాలతో కూడిన పోస్టర్లను కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఒట కోతలపై పూర్తి అవగాహన ఉంటుంది కాబట్టి అందుకు తగ్గట్లు ప్రణాళికాయుత ఏర్పాట్లతో కొనుగోలు పక్రియ సాఫీగా సాగేలా పనిచేయాలన్నారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది అనేది లేకుండా సేవలందించాలన్నారు. ఒకవేళ ఆర్ఎస్‌కే ద్వారా కాకుండా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మాలనుకుంటే రైతులు ఆ వివరాలను ఆర్ఎస్‌కేలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఇలాంటి రైతుల పేరుతో మరొకరు ధాన్యం విక్రయించకుండా దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఈ వివరాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంపైనా సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఇప్పటికే పరిహారం అందించడం జరిగిందని.. అదే విధంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు విజయవాడ డివిజన్ పరిధిలో 45 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 7, విజయవాడ రూరల్‌లో 15, మైలవరంలో 12, జి.కొండూరులో 10, విజయవాడ నార్త్ మండలంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో సిబ్బందితో పాటు ఎక్విప్‌మెంట్, గోనె సంచులు అన్నీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాధారణ రకం (కామన్) క్వింటాకు రూ. 2,300, 75 కిలోలకు రూ. 1,725 అదేవిధంగా గ్రేడ్-ఎ రకం క్వింటాకు రూ. 2,320, 75 కిలోలకు రూ. 1,740 కనీస మద్దతు ధరగా ఉందని వివరించారు. షెడ్యూలింగ్ ప్రకారం గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని.. ప్రతి కేంద్రంలో రెండు చొప్పున హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ రైతే గోనె సంచులుగానీ, హమాలీలుగానీ, రవాణాగానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ సొమ్మును ధాన్యం సొమ్ముతో సహా రైతు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. మిల్లు సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికతో ధాన్యాన్ని రవాణా చేయడం వల్ల అన్‌లోడింగ్‌లో జాప్యం జరక్కుండా చూడొచ్చన్నారు. ధాన్యం కొనుగోలు పక్రియ ముగిసిన 48 గంటల్లో రైతు ఖాతాకి సొమ్ము జమవుతుందని.. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కస్టోడియన్ అధికారులు, టెక్నికల్ సిబ్బంది.. ఇలా ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేసి కొనుగోలు పక్రియను విజయవంతం చేయాలని సూచించారు. రైతుల సహాయార్థం జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం నంబరు (7702003571) అందుబాటులో ఉందని ఆర్‌డీవో తెలిపారు. సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ తోట వెంకట సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎంవీ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రవీణ్‌తో పాటు తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, సహకార, మార్కెటింగ్ అధికారులు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనలో మరో ఎనిమిది మంది అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్):**

లగచర్ల దాడి ఘటనలో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని కొడంగల్ పోలీస్టేషన్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరికొందరి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

## గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్**



**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చతికిలబడిపోతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అధినాయకత్వం మీద గుర్రుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమేనని భావిస్తున్న హస్తం నాయకులు.. కారెక్కెందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేత మాల్యాద్రి నాయుడు, ఇతర నాయకులు గులాబీ గూటికి చేరారు. వీరందరికి తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం ఇంట విషాదం

**అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి**
**హుటాహుటిన ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు**

**అమరావతి, నవంబర్ 16 (సమయం న్యూస్):**

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. చంద్రబాబు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.

## ఉత్తర్‌ప్రదేశ్ రోడ్డు ప్రమాదం

**నవదంపతులతో మరో ఐదుగురు మృతి**

**బిజ్నోర్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతిచెందారు. వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో.. ఆటోను కారు ఢీకొన్నది. కారు ఢీకొన్న తర్వాత.. సమీపంలో ఉన్న విద్యుత్త స్తంభాన్ని ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్-నైనిటాల్ హైవేపై ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోరిక్షాలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడిపోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడిక్కడే మృతిచెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళ్తుండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.

## ట్రంప్‌ని చంపడానికి ప్రయత్నించబోం

**న్యూఢిల్లీ, నవంబర్ 16(సమయం న్యూస్):**

అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ని చంపే ప్రయత్నం చేయబోమని ఇరాన్ గత నెలలో అమెరికాకు తెలియజేసినట్లు తెలుస్తోంది. అమెరికా అధికారులు ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌తో పంచుకన్నారు. అక్టోబర్ 14న ఇరాన్ ఈ మేరకు అమెరికకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్‌కి వ్యతిరేకంగా ఏదైనా బెదిరింపులు యూఎస్ జాతీయ భద్రతకు సంబంధించిన అత్యున్నత ఆందోళన అని బైడెన్ ప్రభుత్వం ఇరాన్‌కి స్పష్టం చేసిందని, అలాంటి ఏ చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని యూఎస్ అధికారులు తెలిపారు. 2020లో డ్రోన్ దాడికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా ట్రంప్ నేరం చేశారని ఇరాన్ ఆరోపిస్తోంది. ట్రంప్ హయాంలో ఇరాన్ అత్యంత శక్తివంతమైన మిలిటరీ కమాండర్ జనరల్ ఖాసిమ్ సులేమాని చంపబడ్డాడు. అయితే, ఇరాన్ మాత్రం ట్రంప్‌ని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తమకు లేదని చెప్పినట్లు తెలుస్తోంది. బదులుగా ఇరాన్ చట్టపరమైన మార్గాల ద్వారా సులేమానీ హత్యకు న్యాయం కోరుతున్నట్లు పేర్కొంది. అంతకుముందు, అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డొనాల్డ్ ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర పన్నుతోందని అమెరికన్ అధికారులు హెచ్చరించారు. అయితే, ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ వాదనల్ని ఖండించింది.

## నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి టౌన్ ప్లానింగ్‌తో సమావేశం

**కీసర మండల్ నాగారం, నవంబర్ 16 (సమయం న్యూస్) :**



నాగారం పురపాలక సంఘం కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఎల్ఆర్ఎస్ -2020 పైన టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించి, ఎల్ఆర్ఎస్ -2020 ప్రక్రియ గురించి మాట్లాడుతూ, ధరఖాస్తులు పరిశీలించి, ప్రక్రియ వేగవంతం చేయుటకు తగు సూచనలు మరియు సలహాలు ఇస్తూ, డిసెంబర్ మాసము లోపు పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేయనైనది. ఈ సమావేశం నందు మేనేజర్ చెంద్రహాశేఖర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్**

**నల్లగొండ,నవంబర్16(సమయం న్యూస్) :**

నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా?

**డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది**
**మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు**




**వరంగల్,నవంబర్16(సమయం న్యూస్):**

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినోన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ

**పటిష్టంగా చట్టం అమలుకు కృష**
**క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**

**విజయవాడ,నవంబర్16(సమయం న్యూస్):**

ఎన్‌టీఆర్ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్టంగా అమలయ్యేలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ పక్రియ దుర్వినియోగం కాకుండా పటిష్ట నిఘా కొనసాగించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సూచించారు. వనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశంతో పాటు ఏఆర్‌టీ, సరోగసీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో చట్టం అమల్లో భాగంగా చేపడుతున్న పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు, డెకాయి ఆపరేషన్లపై సమీక్షించి, ఈ కార్యక్రమాలను పటిష్టంగా కొనసాగించాలని సూచించారు. సమావేశంలో జిల్లాలో కొత్తగా 4 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటుచేసేందుకు అందిన దరఖాస్తులతో పాటు రెన్యువల్‌కు సంబంధించిన 5 దరఖాస్తులు, సవరణలకు సంబంధించిన 4 దరఖాస్తులు, పెనాల్టీకి సంబంధించిన 8 ప్రతిపాదనలను కమిటీ ఆమోదించింది. అదేవిధంగా అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) లెవెల్-1కు సంబంధించి ఒకటి, లెవెల్-2కు సంబంధించి 6, ఏఆర్‌టీ బ్యాంక్‌కు సంబంధించి 2 దరఖాస్తులపై చర్చించి, ఆమోదించడం జరిగింది. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్టు డా. పద్మజ, ఎన్‌హెచ్ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

**మరె 8మంది అరెస్ట్..కలెక్టర్‌కు అదనపు భద్రత**

**వికారాబాద్,నవంబర్16(సమయం న్యూస్):**

లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

## శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్,నవంబర్16(సమయం న్యూస్):**

విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

## మూసీ బాధితులకు బిజెపి అండ

**బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్16(సమయం న్యూస్):**

మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.

## మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

**మూసీ ప్రక్షాళనకు సహకరించండి**
**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్16(సమయం న్యూస్):**

మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని


## సంపాదకీయం

# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం

# యాదగిరిగుట్టలో కార్తీక శోభ

### భారీగా తరలివచ్చిన భక్తులు



**యాదగిరిగుట్ట,నవంబర్16(సమయం న్యూస్) :**

కార్తీక శనివారం పురస్కరించుకుని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయం, అనుబంధ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ సాగుతున్నది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయ తిరువీధులు, ముఖ మండపం, క్యూ కాంప్లెక్, క్యూ లైన్లు భక్తులతో నిండి పోయాయి. కార్తీకమాసం సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. శివాలయంలో శివుడికి దీపారాధన, ప్రత్యేక పూజలు చేశారు. కొండ కింద వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం నిర్వహించిన అర్చకులు సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం చేశారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ చేశారు. అనంతరం తూర్పుకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం సాగుతున్నది.

# తెలుగు చిత్రసీమలో ట్రెండ్ సెట్టర్

### తనకుతానే పోటీగా ఎదిగిన మహోన్నతుడు కృష్ణ
### మరణించి రెండేళ్లయినా ఆయన జ్ఞాపకాలు పదిలం

**హైదరాబాద్,నవంబర్16(సమయం న్యూస్) :**

తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా పేరున్న నటశేఖ కృష్ణ రణించి రెండేళ్లు పూర్తయ్యాయి. 2022 నవంబర్ 15న పరమపదించారు. ఆయన ఓ ట్రెండ్ సెట్టర్‌గా పేరు సంపాదించారు. తెలుగు చలనచిత్ర సీమలో ఎందరో నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు తమదైన ముద్ర వేశారు. వారంతా చిత్రరంగం అభివృద్ధికి దోహదపడ్డారు. చిత్రరంగం నుంచి కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కాయి. అనుబంధ రంగాల్లో ఎందరో ఉపాధి పొందు తున్నారు. ఇలా ఆనాటి నుంచినేటి వరకు చిత్రసీమ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో తమిళనాట స్థిరపడ్డ చిత్రరంగాన్ని హైదరాబాద్‌కు రప్పించే ప్రయత్నంలో అనేకానేకమంది కృషి చేశారు. ఆనాటి సిఎం చెన్నారెడ్డి పట్టుబట్టి వారిని హైదరాబాద్ రప్పించే ప్రయత్నం చేశారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి, స్టూడియోలు కట్టుకోవడానికి స్థలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ క్రమంలో చిత్రరంగంలో తనదైన ముద్ర వేసిన కృష్ణ కూడా హైదరాబాద్‌లో పద్మాలయా స్టూడియోస్ నిర్మాణం చేపట్టారు. అలాగే సినిమా రంగంలో ప్రత్యేకించి తనదైన ముద్రవేశారు. ఓ రకంగా చెప్పాలంటూ కృష్ణ సినిమా రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఇలా ఓతరానికి చెందిన నటుడిగా కృష్ణ నిలిచారు. అంతే గాకుండా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడు. తొలి 70 ఎంఎం చిత్రం, తొలి జేమ్స్ బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం, తొలి ఫుల్ స్కోప్ చిత్రం, తొలి ఈస్ట్ మాన్ కలర్, తొలి డీటీయస్ సినిమా.. ఇలా చెప్పుకుంటే పోతే కృష్ణ సినీప్రస్థానం లో ఎన్నో ప్రయోగాలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండిస్ట్రీలో నూతన ఒరవడికి ఆద్యుడిగా నిలిచిపోయారు. ఇవాళ ఈ ప్రయోగాలన్నీ కూడా చిత్రరంగంలో పెను మార్పులకు కారణం అయ్యాయి. ఎన్నెన్నో ప్రయోగాలకు తానే ముందు నిలిచిన కారణంగా మరెందరో కృష్ణను అనుకరించారు. అంతే గాకుండా ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇకపోతే కృష్ణలో మరో ప్రత్యేక గుణం ఉంది. సినిమా ప్రివ్యూ చూశాక అది ఆడుతుందో లేదో ఇట్టే చెప్పేశావారట. అందుకే మహేశ్ బాబు తన సినిమాల ఆడుతుందా లేదా అన్నది తండ్రి చెప్పాకనే విడుదల చేశారని అంటుంటారు. కృష్ణకు సినిమా నాడి బాగా తెలుసు. ఏ సమయంలో ఏ సినిమా తీస్తే ఆడుతుందో కూడా తెలుసు. ఎంచుకున్న కథలను కాలనుగుణంగా విడుదల చేసేవారు. ఎంచుకున్న కథలు, సినిమాల నిర్మాణంలో వేదం,ఎందరినో ఆదుకున్న మంచి మనసు కారణంగానే ఆయనొక సూపర్ స్టార్ కాగలిగారు. హీరో కృష్ణగా దాదాపు నాలుగు దశాబ్దాలు వెండితెరను ఏలినప్పటికీ ఎవరికీ ఎలాంటి పోటీ కాలేదు. తనకుతానే పోటీ అన్న విధంగా చిత్రరంగంలో ఎదిగారు. అలా కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయక సేవలు అందించారనే చెప్పాలి. సూపర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన ఆయన సినీ ప్రస్థానం సాహసమే ఊపిరిగా.. ధైర్యమే ఆయుధంగా సాగింది. పౌరాణికం, సాంఘికం, జానపదం, జేమ్స్‌బాండ్ చిత్రాల్లోనే కాదు చారిత్రక నేపథ్య కలిగిన చిత్రాలను సైతం తెరకెక్కిం చారు. వెండితెరపై కృష్ణ సృష్టించిన సంచలనాలకు కొదవలేదు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం కూడా కృష్ణకే చెల్లింది. అలా ఏడాదికి పదికి పైగా సినిమాలు చేసేవారు. ఒక ఏడాది 17 సినిమాల్లో నటించారు. 9 ఏళ్లలో అన్ని పాత్రలు కలుపుకుని 100 సినిమాలు చేశారు. వందవ సినిమాగా వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' చలనచిత్రరంగంలో ఓ ప్రభంజనం సృష్టించింది. అప్పటివరకు కృష్ణ నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే,ఈ సినిమా ఒక్కటీ మరో ఎత్తు. సంభాషణలు పలికే తీరు, హావభావాలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసింది. 'మోసగాళ్లకు మోసగాళ్లు'తో ఆ లోటును తీర్చేశారు కృష్ణ. అప్పట్లోనే ఈ చిత్రం పాన్ ఇండియా చిత్రంగా పలు భాషల్లో విడుదలైంది. ఇంగ్లీషులో సంచలనం సృష్టించిన మెకానస్ గోల్డ్ చిత్రం స్ఫూర్తితో దీనిని తెరకెక్కించిన తీరు ఇప్పటికీ వండరే. అప్పుడే ఈస్ట్‌మన్ కలర్‌లో దీనిని నిర్మించిన ఘనత కృష్ణకు మాత్రమే దక్కింది.ఇకపోతే గూఢచారి సినిమాలను కూడా తెలుగుసీమకు పరిచయం చేశారు. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జోన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కృష్ణ సినిమాలు నిలిచేవి. అప్పటివరకు సాగుతున్న ఒరవడిని అధిగమించి తన సినిమాల్లో వైవిధ్యం చూపించేందుకు ఎంతటి సాహసమైనా చేసేవారు. అలా 'కొల్లేటి కాపురం' సినిమాతో తెలుగు తెరకు ఆర్.ఓ సాంకేతికతనకు పరిచయం చేశారు. 'గూడుపుఠాణి' చిత్రాన్ని మొదటి ఆర్ డబ్ల్యు కలర్‌తో తీశారు. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం 'భలే దొంగలు'. తొలి 70 ఎంఎం సినిమా 'సింహాసనం'. స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి సినిమా ఇది. తొలి ఫుల్‌స్కోప్ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. కృష్ణ నటించిన మల్టీస్టారర్ రికార్డును ఇంతవరకు ఎవరూ అందుకోలేకపోయారు. తన తరం నటులతో మొదలైన ఆయన మల్టీస్టారర్ ప్రస్థానం తన తరువాతి తరం నటులతో కూడా కొనసాగింది. 'మల్టీస్టారర్ మూవీ అంటే ఇలా ఉండాలి' అన్న మార్క్‌ను క్రియేట్ చేశారు. కెరీర్ మొత్తంలో 50 మల్టీస్టారర్స్ చేశారు. కృష్ణ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా 'సింహాసనం'. కుటుంబ బంధాలు, ఆత్మీయత, రక్తసంబంధాలు మేళవించిన సినిమాల్లో ఆయన నటించారు అనడం కంటే జీవించారు.ఇలా అనేకానేక వైవిధ్యమైన పాత్రలతో ముందుకు వచ్చారు కనుకనే కృష్ణకు అభిమానులు ఎక్కువ.



# కృష్ణుడు అంటే... ప్రేమతత్వం (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,నవంబర్16(సమయం న్యూస్) :**

కృష్ణుడి జీవితమే ఒక మానవ జీవన అనుభవసారం.. మూర్తీ భవించిన వ్యక్తిత్వ వికాసం..శ్రీకృష్ణుని రూపం నల్లనిది.. మనసు మాత్రం వెన్న పూసలా తెల్లనిది.. దేనికీ భయపడని వ్యక్తిత్వంతో చేపట్టిన ప్రతీ పనిలోనూ విజయం సాధించాడు.. నమ్మిన వారికి కొండంత అండగా నిలిచాడు. అసలు కృష్ణుడంటేనే అలౌకిక ఆనందానికి ప్రతిరూపం.. సచ్చిదానంద రూపం.. సత్‌చిత్ ఆనంద స్వరూపం.. పాపాల్ని నాశనం చేసేదే కృష్ణ తత్వం.. కృష్ణుడి పేరు తలుచుకుంటేనే అమరత్వం సిద్ధిస్తుంది.. జవసత్వాలు ఉట్టి పడతాయి.. కృష్ణ నామం కర్ణపేయంగా ఉంటుంది... పురాణాలలోను, తాత్త్విక గ్రంథాల లోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సాంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశువులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గొపికల మనసు దొచుకున్న వాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహువిధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. కాని ఆ శ్రీకృష్ణుని గురించి ఇంకా ఎన్నో విశేషాలు తెలుసుకోవలసినవి మిగిలిపోతూనే ఉంటాయి, ఉన్నాయి.వెన్న ముద్దల దొంగ...ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగిలిస్తూ వెన్న దొంగగా ముద్రవేసుకున్నాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో మానవులకు అందని దేవరహస్యం ఉందట. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెపుతుంటారు మన పెద్దలు. తన భక్తుల మనసులోని అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడు.అంతా క్రిష్ణమయం... కృష్ణ తత్వం చదివిన వారికి నిజమైన ప్రేమ తత్వం తెలుస్తుంది. కాలానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు నెమలి పింఛాన్ని ధరిస్తాడు...కన్నయ్య వేణువును విడిచిపెట్టి క్షణం కూడా ఉండలేడు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే...చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కన్నయ్య తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. వాళ్ళందరు కలిసి వేణువుని అడిగితే ఇలా అందట... 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అంది. నిజమే! వేణువు అంతా శూన్యం. అంటే, పరిపూర్ణతకు చిహ్నం. మానవుడు అందుకోవాల్సిన మహత్తరమైన ఆధ్యాత్మిక సందేశాన్ని వేణువు అందిస్తుంది. నేను, నాది అనే వాటికి మనిషి దూరం కావాలి. తాను తానుగా మిగలాలి. తన స్వచ్ఛమైన మనస్సును మాధవుడికి అర్పించాలి. అలాంటి మనసున్న మనుషుల్ని పరమాత్మ అక్కున చేర్చుకుంటాడు. వ్యాసమహర్షి శ్రీభాగవతంలో రుతువర్ణన చేస్తూ...'కృష్ణమేఘం' అన్న మాట వాడారు. ఆ మేఘం వెంట వచ్చే మెరుపు కృష్ణయ్య చిరునవ్వేనట! మధురాధిపతే అఖిలం మధురం! కృష్ణుడు మధురకే కాదు, ప్రేమ మాధుర్యానికీ అధిపతి. మొత్తం మీద చెప్పాలంటే శ్రీకృష్ణుడు అంటే ఆనందతత్వం ప్రేమతత్వం స్నేహతత్వం ప్రకృతితత్వం నాయకత్వం నీవే తల్లివి దండ్రివి నీవే నా తోడు నీడ! నీవే సఖుడౌనీవే గురుడవు దైవమునీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా..



# బిజెపి ప్రతిష్టకు కీలకంగా రెండు రాష్ట్రాలు

### జార్ఖండ్, మహారాష్ట్రలో గెపు కోసం అష్టకష్టాలు
### అతిరథ మహారథులంతా ప్రచారంలో నిమగ్నం

**న్యూఢిల్లీ,నవంబర్16(సమయం న్యూస్):**

జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం కోసం అతిరథ మహారథులు ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌థాన్,యోగి ఆదిత్యనాథ్ తదితరులంతా రంగంలోకి దిగారు. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా ఎన్‌డిఎకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదే అన్న ధీమాలో బిజెపి ఉంది. నవంబర్ చివరి వారంలో పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. జమిలి ఎన్నికల గురించి పట్టుదలగాఉన్న బిజెపికి ఈ గెలుపు అనివార్యం. ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే అంతగా అనుకూలం కాలగలదు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఒక అజేయ శక్తిగా ఎదిగింది. అయినా కాంగ్రెస్ ముక్త భార్త అంతగా పనిచేయలేదు. కాంగ్రెస్ పడిలేచిన తరంగంలా దూసుకుని వస్తోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో విపక్ష స్థానం దక్కించుకుంది. దీంతో రాహుత్ ఛరిష్మా కొంత పెరిగింది. అయితే బిజెపి ప్రజల పరంగా ఇష్టవాత్కనిర్ణయాలు తీసుకోవడం లేదు. పెరుగుతున్న ధరలు, జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి కల్పన, బ్యాంక్వడ్డీలు, బంగారం ధలు వంటివన్నీ ప్రజలను కుంగదీస్తున్నాయి. దీంతో బిజెపి తాను ఎంతో చేశానని చెప్పుకున్న ప్రజలకు ఎక్కడం లేదు. అందుకే ఎన్నికల్లో ఘన విజయవాలు దక్కడం లేదు. పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు జరిగాయి.అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిజెపిని తిరిగి గెలిపించాలని బిజెపి నేతలు పదేపదే కోరుతున్నారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలోనూ, రాష్టాల్లోను ప్రతి రోజూ ఒకరిద్దరు చొప్పున బిజెపిలో చేరుతున్నారు. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని పిలుపునిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. సిద్దాంతాలను వల్లె వేసే వామపక్షాలు ఇతరుల దయాదాక్షి ణ్యాలకోసం అర్రులు చాచడంతో అవి దిగజారిపోయాయి. సీతారం ఏచూరి మరణం కూడా లెఫ్టార్టీల ఉనికికి దెబ్బ. ఈ క్రమంలో జమిలి ఎన్నికల ద్వారా బిజెపి తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. ఇప్పటికే జమిలిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక సమర్పించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై అటోఇటో తేలనుంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా ఇండియాకూటమి కూడా గట్టిగానే ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని ఇండియా కూటమినేతలు అన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ వస్తున్న కూటమని గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ విద్యాసంస్థలకు వెంటనే తాగునీటి వసతి కల్పించాలి

**రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి**

**గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష**

**సంగారెడ్డి, నవంబర్ 17 (సమయం న్యూస్) :**

జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు రెసిడెన్షియల్ పాఠశాలలకు, కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ (ఆర్డబ్ల్యూఎస్) అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్డబ్ల్యూఎస్ (రూరల్ వాటర్ సప్లై) ఇంజనీర్లతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు(ఈఈ) విజయ లక్ష్మి, నాగభూషణం, సంపత్, పాషా, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే తాగునీటి సరఫరా కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ విద్యా సంస్థలో ప్రస్తుతం ఉన్న వాటర్ కనెక్షన్స్ సరిపోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని తక్షణమే అదనపు కనెక్షన్స్ ఇవ్వాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా పూర్తి స్థాయి లో అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్, వాటర్ సప్లై చేయిన్కు సంబంధించి రిపేర్లను, ఎప్పటికప్పుడు చేయించాలన్నారు. వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారం రానున్న వేసవిలో పాల్గొనేటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్కు సంబంధించిన పెండింగ్ బిల్స్ పై కలెక్టర్ వల్లూరు క్రాంతి తో ఫోన్లో మాట్లాడి బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెలా చెల్లించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికారులను ఆదేశించారు. సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించాలని, రెగ్యులర్గా వేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా జిల్లాలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పరిశీలనకు రానున్నట్లు అధికారులకు మంత్రి తెలిపారు.



## బీహార్ యువ మహిళా ఎంపీ ఔదార్యం

**ఐదేళ్ల వేతనం డొనేట్**



**బీహార్, నవంబర్ 17 (సమయం న్యూస్) :**

లోక్సభ ఎన్నికల్లో తొలిసారి గెలిచిన బీహార్ ఎంపీ శాంభవి చౌదరి ఐదేళ్లలో తాను అందుకునే వేతనాన్ని సమస్తిపూర్ నియోజకవర్గంలోని బాలికల విద్యకు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ ఎన్నికల సందర్భంగా 'యంగెస్ట్ ఎన్డీఏ క్యాండిడేట్' అని ప్రధాని మోడీచే పిలవబడిన ఈ యువ మహిళా నేత 'పడేగా సమస్తిపూర్ బడేగా సమస్తిపూర్' డ్రైవ్లో భాగంగా తన వేతనాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో తాను పొందే జీతాన్ని చదవు మధ్యలో మానేసిన బాలికల విద్య పూర్తి చేయడం కోసం ఖర్చు చేస్తానని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్కు చెందిన లోక్ జనశక్తి పార్టీకి చెందిన ఈ యువ ఎంపీ అన్నారు.

## వనపర్తిలో చికిత్స పొందుతున్న వోల్వో బస్సు ప్రమాద బాధితులు



**వనపర్తి, నవంబర్ 17 (సమయం న్యూస్) :**

??జాతీయ రహదారి పెబ్బేరు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున వోల్వో బస్సు అదుపుతప్పి పొలాలలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. గాయాలైన 15 మంది క్షతగాత్రులను పోలీసులు అంబులెన్స్ లో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఊదమంటారనే భయం.. ఊపిరి తీసింది..

**పోలీసులకు భయపడి..**

**ప్రాణాలు పోగొట్టుకున్నాడు..**

**డ్రంకన్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు రాంగ్ రూట్లో డ్రైవింగ్**

**శంషాబాద్ ఫ్లైఓవర్ పై రోడ్డు ప్రమాదం**



**శంషాబాద్, నవంబర్ 17 (సమయం న్యూస్) :**

శంషాబాద్ ఫ్లైఓవర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ ఉండడంతో వాహనదారుడు రాంగ్ రూట్లో వేగంగా వెళ్లి కారు ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతి. సదరు వ్యక్తి తాగిన మైకంలో పోలీసులను చూసి భయాందోళనలకు గురై రాంగ్ రోడ్డు లో వెళ్లి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇప్పటి వరకు మొత్తం 8,41,256కుటుంబాల సర్వే పూర్తి



**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ముమ్మరంగా సాగుతోంది. ఈ సర్వే ఈ నెల 6వ తేదీ ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నవంబర్ 6 నుంచి 8 వరకు ఎన్యుమరేటర్లు వారి బ్లాకుల్లోని ఇళ్లను సందర్శించి ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు. నవంబర్ 9వ తేదీ నుండి వారు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సంబంధిత వివరాలను ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారు. సర్వే సజావుగా సాగేందుకు, మూడు సర్కిళ్లకు ఒక్కొక్క నోడల్ అధికారి నియమితులయ్యారు. వారీ తో పాటుగా జోనల్ కమిషనర్లు మానిటరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో తప్పులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కోడింగ్ ప్రక్రియ నమోదుకు అవసరమైన సూచనలు అక్కడికక్కడే అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం .149073 కుటుంబాలు సర్వే పూర్తి కాగా, ఇప్పటి వరకు మొత్తం .841256.. కుటుంబాల వివరాలు సర్వే చేయబడ్డాయి.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

**రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 50 శాతం ఇంటింటా సర్వే జరిగింది**

**రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మందికి పైగా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ నియామకం**

**ప్రతి జిల్లాకు లాగిన్ శిక్షణలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు దిశానిర్దేశం**

**రాష్ట్ర నోడల్ అధికారి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని శిక్షణకు హాజరైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రాష్ట్ర నోడల్ అధికారి, హైదరాబాద్ జిల్లా అనుదీప్ దురిశెట్టి సూచించారు. శనివారం హైదరాబాద్ షేక్ పేట నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు( %ఒశీం% ) లకు చేపట్టిన శిక్షణా శిబిరంలో రాష్ట్ర నోడల్ అధికారి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డేటా ఎంట్రీ నమోదు విధివిదానాలపై వివరించారు. తదుపరి సిసిజీ దేవలపర్ జెల్ల లోకేష్, సిజిజి సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నమోదు చేసిన ఫారం ల ద్వారా శిక్షణ లో క్షుణ్ణంగా అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడ శిక్షణ పొంది %ఒశీం% లు జిల్లాలోని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ అందించేందుకు ఈ శిక్షణ ఎంతో కీలకమని అన్నారు. ఈ శిక్షణలో వివిధ జిల్లాలు, జిహెచ్ఎంసి నుండి దాదాపు 300 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. వీరు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేల మందికి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మెరుగైన శిక్షణ అందించనున్నారని తెలిపారు. డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 50 శాతం పైగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని, అలాగే కొన్ని జిల్లాలో 70 శాతం వరకు సర్వే జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరిస్తున్నారని సర్వే వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అర్థ గణాంక శాఖ సంచాలకులు ఓం ప్రకాష్, ప్రణాళిక శాఖ సంచాలకులు రూఫస్ దత్తం, సీసీజీ ప్రాజెక్టు మేనేజర్ జెల్ల లోకేష్ లోకేష్,ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న యూపీ మంత్రి.. రూ. 2.8 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**ఉత్తర ప్రదేశ్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

ఉత్తర ప్రదేశ్ మంత్రి నంద్ గోపాల్ గుప్తా కుమారుడిని అంటూ అకౌంటెంట్ రితేష్ శ్రీవాస్తవకు సైబర్ నేరగాళ్లు కాల్ చేశారు. నేను బిజినెస్ మీటింగ్ లో ఉన్నాను. నాకు అర్జెంటుగా డబ్బులు కావాలి, త్వరగా పంపండంటూ చెప్పడంతో, అకౌంటెంట్ మూడు ఖాతాల్లో డబ్బులు పంపాడు. తర్వాత ఆ ఖాతాలను చెక్ చేయగా అవి మంత్రి కొడుకువి కాదని తెలిసింది. అకౌంటెంట్ భయపడి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## చెక్కులు పంపిణీ



**బాన్సువాడ, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి,రుద్రూర్,వర్ని, చందూర్,నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండలాల పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లులు రూ.7.51 కోట్ల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి. బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద లబ్ధిదారులకు పోచారం గారు చేక్కులను పంపిణీ చేసారు. కోటగిరి,రుద్రూర్,వర్ని, చందూర్ మండలాల లబ్ధిదారులకు రూ. 3కోట్ల 99 లక్షల రూపాయలు బాన్సువాడ,నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల లబ్ధిదారులకు రూ. 3కోట్ల 52 లక్షల రూపాయలు మొత్తం : 7కోట్ల 51 లక్షల రూపాయలు ఈ కార్యక్రమంలో బాన్సువాడ,నసురుల్లాబాద్, బీర్కూర్, కోటగిరి, రుద్రూర్, వర్ని,చందూర్ మండలాల ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## నటి కస్తూరి అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

తెలుగువారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కన్నడ నటి కస్తూరిని పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో కస్తూరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 3న చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన నటి.. '300 సంవత్సరాల కిందట ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు.. ప్రస్తుతం మాది తమిళ జాతి అంటున్నారన్నారు. ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరు' అంటూ ద్రవిడ సిద్ధాంత వాదులపై ఆమె మండిపడ్డారు. 'ఇతరుల ఆస్తులను లూటీ చేయొద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండడంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని' విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు, అటు తమిళనాడులోనూ పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. వివాదం ముదురుతుందని గ్రహించిన కస్తూరి బహిరంగ క్షమాపణలు చెప్పారు. అయితే నటి వ్యాఖ్యలపై మహాజన సంఘం రాష్ట్ర సభ్యుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా అప్పటి నుంచి కస్తూరి పరారీలో ఉన్నారు. ముందస్తు బెయిల్ కోసం మద్రాస్ హైకోర్టు ఆశ్రయించగా.. ఆ పిటిషన్ను ఏకసభ్య ధర్మాసనం కొట్టివేసింది. తాజాగా హైదరాబాద్ లోణి గచ్చిబౌలి పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

## ఫైర్ సేఫ్టీపై అవగాహన

**హైదరాబాద్ నవంబర్ 16 (సమయం న్యూస్) :**

ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పించడంతో పాటు, అగ్నిప్రమాదంపై అవగాహన పెంచేందుకు సచివాలయంలోని ఫైర్ సర్వీసెస్ డిపార్ట్ మెంట్ ఈ రోజు డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో %ట్రాఖీ% సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. గతంలో తెలంగాణ స్పెషల్ పోలీసుల రక్షణలో ఉన్న సచివాలయం భద్రతను ఇటీవల ఎస్పీఎఫ్కి అప్పగించబడింది.ప్రసాద్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జన్య, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎ.యాదయ్య, ప్రాథమిక అగ్నిమాపక అవగాహన, ఫైర్ ఎక్స్ టింగ్విషర్లు/ఫిక్స్డ్ ఫైర్ ఇన్స్టాలేషన్లను ఎలా ఉపయోగించాలనె అంశాన్ని వివరించారు. ఫైర్ సేఫ్టీ నివారణతో సహా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రజలను తరలించే విధానాల గురించి అగ్నిమాపక అధికారులు %ట్రాఖీ% సిబ్బందికి తెలియజేశారు. బ్రొంటో స్కై లిఫ్ట్ (%దీూా%) ద్వారా టెర్రేస్ నుండి ఎలా రక్షించాలో, శ్వాస వ్యాయామాలు, కృత్రిమ శ్వాసక్రియతో కూడిన పద్ధతిని %ట్రాఖీ% సిబ్బందికి ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. అవగాహన కార్యక్రమంలో సచివాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ దేవదాస్, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం తెలుగు దినపత్రిక

# కొత్త ఎస్.హెచ్.జి గ్రూపుల ఏర్పాటు పై దృష్టి సారించాలి





**అర్హత గల ప్రతి మహిళకు ఎస్.హెచ్.జి లో సభ్యత్వం ఉండాలి**

**బ్యాంకు లింకేజీ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్**

**హైదరాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం లేని అర్హులైన మహిళలను గుర్తించి కొత్త ఎస్.హెచ్.జి గ్రూపులను ఏర్పాటు చేయాలని తెలిపారు. శనివారం ఎం ఏ యు డి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన జిహెచ్ఎంసి, మెప్మా అధికారులతో స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ టార్గెట్, లక్ష్యసాధన, కొత్త గ్రూపుల ఏర్పాటు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కార్యకలాపాల అభివృద్ధి తదితరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త మహిళా సంఘాల ఏర్పాటుతో పాటు పాత సంఘాలను పటిష్ట పరిచేందుకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేరడానికి ప్రోత్సహించాలని, ఇప్పటికీ సభ్యులుగా లేని మహిళలను గుర్తించాలని తెలిపారు. డిసి లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి కొత్త ఎస్.హెచ్.జి లను ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని, స్వయం సహాయక సంఘాల ఏర్పాటు తో మహిళా ఆర్థిక స్వాలంబనకు, మహిళల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. టి.ఎం.సి లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్.పి లు, జిహెచ్ఎంసి పి.డి లు, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. డిసెంబర్, 2024 మాసాంతానికి కొత్త ఎస్.హెచ్.జి లను ఏర్పాటు చేసి కొత్త సభ్యుల నమోదు పూర్తి చేయాలన్నారు. కొత్త ఎస్.హెచ్.జి లను ఏరియా లెవల్ ఫెడరేషన్లు, టౌన్ ఫెడరేషన్లకు అటాచ్ చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించాలని కోరారు. లక్ష్య సాధనకు నెల వారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, జీహెచ్ఎంసీ బ్యాంకు లింకేజీ ద్వారా నెలకు కనీసం 200 కోట్ల రూపాయల రుణాలు అందించాలన్నారు. మెచ్యూరిటీ ఎస్ హెచ్ జి గ్రూపులలో బిజినెస్ ఓరియంటేషన్ తీసుకురావాలని, మహిళలను వ్యాపారాల వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంకర్స్ తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అభివృద్ధికి స్థానిక ఎన్.జి.ఓ లను, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ లను గుర్తించాలన్నారు. డి.సి, పి.డి ల స్థాయిలో ఎన్.జి.ఓ ల మ్యాపింగ్ జరగాలని తెలిపారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, సి.ఎస్.ఓ లు, ఎన్.జి.ఓ లు, బ్యాంకర్లు, ఏ.సి.ఎల్.బి లు, పి.డి లకు వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 7, 8, 9వ తేదీలలో ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించే కార్నివాల్ కోసం కార్యక్రమాల నిర్వహణకు ప్లాన్ చేయాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటయ్యే ఎస్.హెచ్.జి లకు, ఇప్పటికే ఉన్న టౌన్ లెవెల్, ఏరియా లెవల్ ఫెడరేషన్ లకు శిక్షణలు నిర్వహించాలని, అదేవిధంగా సొంత శిక్షణ కేంద్రాలు, మాడ్యూల్స్ కలిగి ఉన్న బ్యాంకులను సంప్రదించి శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ కు శిక్షణ ఇచ్చే విభాగాల అధికారులలో 20 మంది శిక్షకులను గుర్తించాలని తెలిపారు. టి.ఎల్.ఎఫ్, ఏ.ఎల్.ఎఫ్ ల సమావేశాలకు డి.సి లు, మున్సిపల్ కమిషనర్లు రెగ్యులర్ గా హాజరు కావాలని సూచించారు. ఎస్.హెచ్.జి లకు బ్యాంకు లింకేజీలు, నిధుల పంపిణీ, ఎస్.హెచ్.జి లకు శిక్షణలను ఎం.ఏ.యు.డి డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక పర్యవేక్షిస్తారని తెలిపారు. జీహెచ్ఎంసీలోని యు.సి.డి విభాగాన్ని పటిష్టం చేసేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సి.డి.ఎం.ఏ డైరెక్టర్ శ్రీదేవి, ఎంఏయుడి డిప్యూటీ సెక్రెటరీ ప్రియాంక, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ (యు సి డి) చంద్రకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, మెప్మా స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్స్ పద్మ, .జీహెచ్ఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**నిజామాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రతి మూడు కేంద్రాలకు ఒకరు చొప్పున 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి..**

ఆర్మూర్ మార్గంలో అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యూ.బీ(రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా, ఈ నెల 17, 18 తేదీలలో గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించబడిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యు.బీ పనులు జరుగుతున్నందున నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నెల రోజుల పాటు నిజామాబాద్ - ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలను దారిమళ్లించడం జరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్-3 పరీక్షల కోసం ఆర్మూర్ వైపు వెళ్లాల్సిన వారు, ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయం కంటే ముందుగానే బయలుదేరాలని కలెక్టర్ సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





**నిజామాబాద్, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

నిజామాబాద్, నవంబర్ 16 : మాక్లూర్ మండలం మాణిక్ భండార్ లో మెప్మా అధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంటదివెంట ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుంది తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగు నీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను, మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని, అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట మెప్మా పీ.డీ రాజేందర్, కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఉప్మా తినడం లేదా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!

ఉప్మా అంటే చాలామంది ఎక్కువగా తినడానికి మక్కువ చూపించరు. అంతేకాకుండా ఇది ఒక డైట్ ఫుడ్ బ్రేక్ ఫాస్ట్ లలో చాలా సులువుగా చేసుకునేటువంటి టిఫన్లలో ఇది కూడా ఒకటి..అతి తక్కువ సమయంలోనే దీనిని తయారు చేయడం.. ముఖ్యంగా ఉదయం పూట అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. కానీ ఇంట్లో తయారు చేసే ఉప్మాలో మాత్రం తినరు అలాగే హెూటల్స్ లో ఇతరత్రా వాటిలో దొరికేటువంటి టిఫన్లను ఎక్కువగా తింటూ ఉంటారు. అయితే ఉప్మా తినడం వల్ల కలిగే పలు రకాల ప్రయోజనాలను తెలుసుకుందాం. అయితే ఉప్మాన తినడం వల్ల ఎముకలు చాలా దృఢంగా తయారవుతాయి.. గుండె మరియు ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండడానికి చాలా ఉపయోగపడుతుంది. ఉప్మాలో ప్రోటీన్స్ కూడా చాలా ఎక్కువగానే లభిస్తాయి.. దీని అతి తక్కువ నూనెతో తయారు చేయడం వల్ల ఆరోగ్యానికి సైతం హాని కలగకుండా ఉంటుందట. ఈ ఉప్మాలో శనగపప్పు, పెసరపప్పు ,పల్లీలు వంటివి వేసుకొని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలిగిస్తుంది.

## ఐఐటి మద్రాసుతో ఎపి ప్రభుత్వం కీలక ఒప్పందాలు

**అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యం**

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో 8 విభాగాల ఒప్పందం**

1. ఐఐటిఎం %-% ఎపి సిఆర్ డిఏ

అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహా కోసం ఈ ఒప్పందం కుదిరింది. అమరావతిని అంతర్జాతీయస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఫిజికల్, వర్చువల్ పద్ధతుల్లో ఐఐటిఎం సంస్థ ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేస్తుంది.

2. ఐఐటిఎం %-% ఎపి మారిటైమ్ బోర్డు

సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటిఎం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఒప్పందం కుదిరింది. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పరిశోధనతోపాటు కన్సల్టెన్సీ, విద్య, శిక్షణ ప్రయోజనాలను సాధించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

3. ఐఐటిఎం %-% ఎపి స్కిల్ డెవలప్ మెంట్

స్వయం ప్లస్, ఐఐటిఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫారాల ద్వారా స్కేల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఎపి స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

4). ఐఐటిఎం %-% ఎపి విద్యాశాఖ

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరుపార్టీల నడుమ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఐఐటిఎం ప్రవర్తక్ విద్యాశక్తి ద్వారా ఎపిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐఐటిఎం సాంకేతిక శిక్షణ ఇస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.

5). ఐఐటిఎం %-% ఇన్వెస్టిమెంట్ %ఒ% ఇన్ ఫ్రాస్ట్రక్చర్ శాఖ

విమానాశ్రయాలను లాజిస్టిక్స్ / మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ముఖ్యంగా కుప్పం, పుట్టపర్తి విమానాశ్రయాలపై దృష్టిసారించడం, ఆయా ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను గుర్తించి అభివృద్ధి చేయడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

6. ఐఐటిఎం %-% ఐటి శాఖ

అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం. తద్వారా రాష్ట్రంలో అంతర్జాతీయ డేటా కనెక్టివిటీని మెరుగుపరచడం.

7. ఐఐటిఎం %-% ఆర్ టిజిఎస్ శాఖ

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డాటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్ వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం ఐఐటిఎం ప్రవర్తక్ తో ఎపి ఆర్టీజిఎస్ కలసి పనిచేస్తుంది.

8. ఐఐటిఎం %-% క్రీడల శాఖ

అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటిఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ఈ ఒప్పందం ఉపకరిస్తుంది.

## హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల సమీక్షా సమావేశం

**ఈ నెల 19వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటిస్తుండడంతో ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం**



**హనుమకొండ, నవంబర్ 16 (సమయం న్యూస్) :**

సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,కొండా సురేఖ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఎంపీలు బలరాం నాయక్ , కడియం కావ్య , జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి, ఇతర ముఖ్య నేతలు. సిఎం పర్యటన విజయవంతం చేయడానికి నేతలకు దిశా నిర్దేశం చేసిన పీసీసీ చీఫ్,మంత్రులు.. మంత్రి పొన్నం ప్రభాకర్ సిఎం పర్యటనను విజయవంతం చేయాలి.. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత క్షేత్ర స్థాయిలో కార్యకర్తల భాగస్వామ్యం లేదని భావన ఉంది. ఈ సమావేశంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలి.. లబ్దిదారులను నేరుగా భాగస్వామ్యం చేయాలి.. 10 సంవత్సరాలుగా జెండా పట్టుకుని పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన ప్రతి కార్యకర్త పాల్గొనేలా మోటివేట్ చేయాలి.. సభ ప్రభుత్వం చేసే బాధ్యత ప్రభుత్వం ది ... పార్టీ ది పార్టీ అందుకే పీసీసీ వచ్చారు..సమావేశంలో హుస్నాబాద్ మండలాలు, జమ్మికుంట వరకు కార్యకర్తలను తీసుకుపోవచ్చు.. 20న వేములవాడ లో సిఎం గారి సభ కార్యక్రమం ఉంది..25 న కరీంనగర్ లో ఉంది.. ఆయా మండలాలను అక్కడ ఇన్వాల్వ్ చేయాల్సి ఉంటుంది.. ప్రతి కార్యకర్తకి ఈ సమావేషం ఉద్దేశ్యం తెలియాలి..వారందరికీ సమావేశం సమాచారం ఉండాలి.

# మూడు విభాగాల్లోనూ పేలవ ప్రదర్శనే ఓటమికి కారణం

**టీ20 సిరీస్ ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్**

సొంత గడ్డపై భారత్ చేతిలో దక్షిణాఫ్రికా ఘోర పరాభవం చవిచూసింది. నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌లో 3-1 తేడాతో ఓడిపోయింది. జోహెన్నెస్‌బర్గ్ వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ మాట్లాడాడు. సిరీస్ ఓటమిపై స్పందించాడు. మూడు విభాగాల్లోనూ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్)లో పేలవ ప్రదర్శనే కారణం అని చెప్పాడు. ఈ ఓటమి భాదించిందని అన్నాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్‌లో వైడ్‌ల రూపంలో 17 పరుగులు సమర్పించడం పై అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ సమం చేయాలని భావించినట్లు చెప్పుకొచ్చాడు. అయితే.. అన్ని విభాగాల్లో విఫలం కావడంతో ఓడిపోయామన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే భారత జట్టు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో ఒత్తిడి తీసుకువచ్చిందన్నాడు.బంతులను నేరుగా స్టంప్స్ పైకి వేయాలన్నాడు. రెండు లేదా మూడు వైడ్లు వేస్తే ఓకే కానీ 15 ప్లస్ వైడ్స్ వేయడం సరైంది కాదన్నాడు. తమ ప్రణాళికలను మైదానంలో సమర్థవంతంగా అమలు చేయలేకపోయామని చెప్పుకొచ్చాడు. జట్టు సరైన మార్గంలో నడవాల్సి ఉందని, 2026 టీ20 ప్రపంచకప్‌లోపు సాధిస్తామనే ధీమాను వ్యక్తం చేశాడు. ఇక ఈ సిరీస్‌లో మార్కో జాన్సెన్, గెరాల్డ్ కొయెట్జీ ప్రదర్శనలు సానుకూలాంశలు అని మార్‌క్రమ్ చెప్పాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజూ శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లు ) మెరుపు శతకాలతో చెలరేగారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరగులకే కుప్పకూలింది. దీంతో భారత్ 135 పరుగుల తేడాతో గెలుపొందింది.

# తొలి టెస్టుకు శుభ్‌మన్ గిల్ దూరమయ్యే అవకాశాలు

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హొరాహొరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లకు వరుసగా గాయాలవుతున్నాయి. సిరీస్ ఆరంభం కాకముందే ఏకంగా ముగ్గురు స్టార్ ప్లేయర్లు గాయపడ్డారు. కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలకు గురువారం గాయాలైన విషయం తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో శుభ్‌మన్ గిల్ కూడా చేరాడు.శుభ్‌మన్ గిల్ బొటనవేలు ఫ్రాక్చర్ అయ్యింది. స్లిప్‌లో క్యాచ్ పడుతుండగా గాయపడ్డాడు. స్కానింగ్ అనంతరం గిల్‌కు తీవ్రమైన గాయం అయినట్లు తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుకు అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. "మ్యాచ్ సిమ్యులేషన్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ బొటనవేలుకు గాయమైంది. వైద్యసిబ్బంది సూచనల మేరకు స్కానింగ్ చేయగా బొటనవేలు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. తొలి టెస్టుకు అందుబాటులో ఉండటం దాదాపు కష్టమే. రెండో టెస్టు ప్రారంభ సమయానికి మాత్రం పూర్తిగా కోలుకోగలడు" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.అంతకుముందు కేఎల్ రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. ప్రసిధ్ కృష్ణ వేసిన బంతికి రాహుల్ మోచేతికి గాయమైంది. నొప్పి తీవ్రత, సుదీర్ఘ సిరీస్ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకొని కేఎల్ రాహుల్ మైదానాన్ని వీడాడు. మరోవైపు విరాట్ కోహ్లికి కూడా గాయమైందని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. అంతేగాక మిస్టరీ గాయం కోసం కోహ్లి స్కానింగ్‌కు కూడా వెళ్లాడని రాసుకొచ్చింది. అయితే కోహ్లి బాగున్నాడని, అతని విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.కాగా, వ్యక్తిగత కారణాలతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్ టెస్టుకు దూరమవుతున్నాడని ప్రచారం సాగుతున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాలపాలవ్వం టీమిండియా శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. రోహిత్ స్థానంలో కేఎల్ రాహుల్ బదులుగా గిల్‌ను ఓపెనర్‌గా పంపాలని సూచనలు వస్తున్న వేళ.. గిల్‌కు గాయమవ్వడం గమనార్హం. అయితే గురువారమే రితికా పండంటి మగబిడ్డక జన్మనివ్వడంతో రోహిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశమూ ఉంది.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30)

డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)

డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)

డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)

జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).




# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్ మార్పు



వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్‌లో ఐసీసీ మార్పులు చేసింది. ట్రోఫీ టూర్‌ను పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నిర్వహించడంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. గ్లోబల్ బాడీ ఆఫ్ క్రికెట్ పీఓకేను చేర్చని సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ట్రోఫీ టూర్ ఇప్పుడు కరాచీ, రావల్పిండి, ఇస్లామాబాద్, ఖైబర్ పఖ్తుంక్వాలో జరుగనుంది. తాజాగా.. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ తన 'గ్లోబల్ ట్రోఫీ టూర్'ని శనివారం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో టూర్ ప్రారంభం కానుందని ఐసీసీ పేర్కొంది.ట్రోఫీ టూర్ పాకిస్తాన్ రాజధాని నవంబర్ 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కానుంది. నవంబర్ 17న తక్షిలా, ఖాన్‌పూర్.. నవంబర్ 18న అబోటాబాద్, నవంబర్ 19న ముర్రే, నవంబర్ 20న నథియా గలీ, నవంబర్ 22 నుండి 25న కరాచీలో ముగుస్తుంది. అంతకుముందు.. నవంబర్ 14న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్కర్డు, ముర్రీ, హుంజా, ముజఫరాబాద్ వంటి నగరాలలో ట్రోఫీ నిర్వహిస్తుందని ప్రకటించింది. కాగా.. భద్రతా సమస్యలపై టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లడం లేదన్న సంగతి తెలిసిందే..

ట్రోఫీ టూర్ యొక్క ముఖ్య తేదీలు:

16 నవంబర్ - ఇస్లామాబాద్, పాకిస్తాన్

17 నవంబర్ - తక్షిలా మరియు ఖాన్పూర్, పాకిస్తాన్

18 నవంబర్ - అబోటాబాద్, పాకిస్తాన్

19 నవంబర్- ముర్రే, పాకిస్తాన్

20 నవంబర్- నథియా గాలి, పాకిస్థాన్

22 - 25 నవంబర్ - కరాచీ, పాకిస్తాన్

26 - 28 నవంబర్ - ఆఫ్ఘనిస్తాన్

10 - 13 డిసెంబర్ - బంగ్లాదేశ్

15 - 22 డిసెంబర్ - దక్షిణాఫ్రికా

25 డిసెంబర్ - 5 జనవరి - ఆస్ట్రేలియా

6 - 11 జనవరి - న్యూజిలాండ్

12 - 14 జనవరి - ఇంగ్లండ్

15 - 26 జనవరి - భారతదేశం

27 జనవరి - ఈవెంట్ ప్రారంభం- పాకిస్తాన్

# నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను

**తెలుగు కుర్రాడు తిలక్ వర్మ**

జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెన్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్క్‌లతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు."గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను. అయితే దక్షిణాఫ్రికాలోని సవాలైన పరిస్థితుల్లో వరుసగా రెండు సెంచరీలను ఊహించలేదు. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేకపోతున్నాను. దేవునికి, కెప్టెన్ సూర్యకు కృతజ్ఞతలు చెప్పాలి. ఇక సెలబ్రేషన్స్ గురించి చెప్పాలంటే.. గత కొన్ని నెలల్లో గాయానికి గురయ్యాను. కానీ దేవునిపై, నా ప్రక్రియపై విశ్వాసాన్ని ఉంచి కొనసాగించాను. అందుకే భగవంతునికి అంకితమిచ్చేలా సంబరాలు చేశాను" అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.




# తుది జట్టులో నితీశ్‌కు ఛాన్స్ ఇవ్వండి: రవిశాస్త్రి

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హొరాహొరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే గత రెండు ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ విజయఢంకా మోగించినప్పటికీ, ప్రస్తుతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకోవాలంటే భారత్ తీవ్రంగా శ్రమించాల్సిందే. టాస్, తుది జట్టు ఎంపిక నుంచి ఫీల్డింగ్ మోహరింపు వరకు పదునైన వ్యూహాలతో బరిలోకి దిగాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో టీమిండియా మేనేజ్మెంట్‌కు తుదిజట్టు ఎంపిక గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. కోచ్‌గా ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ఓడించిన అనుభవం రవిశాస్త్రికి ఉంది. అయితే ఈ ప్రముఖ వ్యాఖ్యాత.. రోహిత్ గైర్హాజరీ అయితే భారత తుదిజట్టు ఎంపిక ఎలా ఉండాలో వివరించాడు. ఆస్ట్రేలియాలో ఇండియా-ఏ తరఫున అభిమన్యు ఈశ్వరన్ నిరాశపరిచాడని, రోహిత్ గైర్హాజరీలో ఈ యువ ప్లేయర్‌ను ఓపెనర్‌గా పంపవద్దని చెప్పాడు. గత పర్యటనలో ఓపెనర్‌గా అనుభవం ఉన్న శుభ్‌మన్ గిల్‌ను యశస్వీ జైస్వాల్‌కు తోడుగా బరిలోకి దించాలని సూచించాడు. కేఎల్ రాహుల్‌ను వన్‌డౌన్‌లో పంపాలని రవిశాస్త్రి తెలిపాడు. ఫామ్, పరుగులను లెక్కలోకి తీసుకోకుండా కాళ్ల కదలికలు, టెక్నిక్ ఆధారంగా మూడో స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అన్నాడు. ఆ తర్వాతి బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను వరుసగా పంపించాలని పేర్కొన్నాడు. ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తుదిజట్టులో సెలక్ట్ చేయాలని వెల్లడించాడు. కేవలం ఒక్క స్పిన్నర్‌ను మాత్రమే తీసుకోవాలని, అలాగే పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వాలని సూచించాడు. రవీంద్ర జడేజా లేదా వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరికి అవకాశం ఇవ్వాలని రవిశాస్త్రి అన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లతో పాటు నితీశ్ రెడ్డి పేస్ బాధ్యతల పంచుకుంటాడని తెలిపాడు. నితీశ్ మంచి స్పెల్స్‌తో పాటు బ్యాటింగ్ చేయగలడని, గత పర్యటలో శార్దూల్ ఠాకూర్ పోషించిన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించగలడని శాస్త్రి తెలిపాడు. రవిశాస్త్రి సూచించిన భారత తుది జట్టు: శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్.

# మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్

యూట్యూబర్ బాక్సర్‌గా మారిన 27 ఏళ్ల జేక్ పాల్ ప్రముఖ బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌ను ఓడించాడు. డల్లాస్ కౌబాయ్స్ హోమ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరిగింది. 27 ఏళ్ల జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో టైసన్‌ను ఓడించాడు ఏకగ్రీవ నిర్ణయంతో జేక్ పాల్ గెలిచాడు. మ్యాచ్ ఆశించిన స్థాయిలో ఉత్కంఠగా సాగలేదు. మ్యాచ్‌కు ముందు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కానీ, మ్యాచ్ తర్వాత ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకోవడం కనిపించింది. ఆఖరి గంట మోగడానికి ముందు, పాల్ కూడా టైసన్‌కు వంగి గౌరవం ఇచ్చాడు. న్యాయనిర్ణేతలు 80-72, 79-73, 79-73 తేడాతో జేక్ పాల్‌ను విజేతగా ప్రకటించారు. టైసన్ ప్రారంభంలో దూకుడు వైఖరిని అవలంభించాడు. కొన్ని మంచి పంచ్‌లు చేశాడు, కానీ మిగిలిన సమయంలో టైసన్ పెద్దగా దాడి చేయలేకపోయాడు. 58 ఏళ్ల టైసన్ తన 20 ఏళ్ల కెరీర్‌లో మొదటి సారి ప్రొఫెషనల్ ఫైట్‌లో పెద్దగా ఏమీ ప్రభావం చూపలేకపోయాడు. ఆరంభం తర్వాత పాల్ మరింత దూకుడుగా కనిపించాడు, కానీ అతని పంచ్‌లు అంత ప్రభావవంతంగా లేవని నిరూపించాడు. ఇద్దరి మధ్య వయసు తేడా స్పష్టంగా కనిపించింది.బౌట్ అనంతరం మైక్ టైసన్, జేక్ పాల్ మామూలుగానే అభివాదం చేసుకున్నారు.

www.epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
సామాన్యుల గళం తెలుగు దినపత్రిక

## ధనుష్‌పై నయక విమర్శలు

లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.



## కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

## ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?





## నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి : శ్రీలీల

పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలివేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.

## సాహిబా ప్రేమలో మునిగితేలుతున్న విజయ్

అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరీయే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek art printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10,GROUND FLOUR budha bhavan m.g.road secundrabad 03. Ali publicacstion Hyderabad, www.samayam.net. Mobile no. 98660 19778, 89789 60131.